RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 279 పేజీలు - 05 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

గురువారం13 జూన్ 2024



మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం

# నవశకం ఆరంభం

- ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం
- మంత్రులుగా 24 మంది సైతం..
- ప్రధాని మోడీ సహా సినీ, రాజకీయ ప్రముఖుల హాజరు
- వేదికపై ప్రత్యేక ఆకర్షణగా మెగా బ్రదర్స్





ఆంధ్ర ప్రగతి గన్నవరం జూన్ 12:

ఏపీ నూతన ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణం చేయించారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. ప్రధాని మోదీ చంద్రబాబును ఆత్మీయ ఆలింగనం చేసుకుని అభినందించారు. అనంతరం ఏపీ మంత్రిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. కొణిదెల పవన్‌కల్యాణ్ అనే నేను అని ఆయన అనగానే అభిమానుల కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది. ఏపీ మంత్రిగా రెండోసారి టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రమాణం చేశారు. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణం చేయించారు. కాగా, ఈ కార్యక్రమానికి మహామహులు హాజరయ్యారు. మంత్రుల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేయగా.. మెగా అభిమానులు అరుపులు, కేకలతో సందడి చేశారు.

మిగతా లోపలి పేజీల్లో

## అతనికి క్షమాబిక్ష పెట్టే అవకాశమే లేదు..!

-భారత రాష్ట్రపతి ద్రౌపతి.



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జూన్ 12: ముర్ము దాదాపు 24 ఏళ్ల నాటి ఎర్రకోటపై దాడి కేసులో దోషిగా తేలిన పాకిస్థాన్ ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్ క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించినట్లు అధికారులు తెలిపారు.జూలై 25, 2022న రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించిన రెండవ క్షమాభిక్ష పిటిషన్ ఇది. ఈ కేసులో అతనికి విధించిన మరణశిక్షను ధృవీకరిస్తూ నవంబర్ 3, 2022న ఆరిఫ్ వేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. మే 15న ఆరిఫ్ క్షమాభిక్ష పిటిషన్ రాగా.. మే 27న తిరస్కరించినట్లు రాష్ట్రపతి కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చాయి. ఉరిశిక్షను సమర్థిస్తూ సుప్రీంకోర్టు, ఆరిఫ్‌కు అనుకూలంగా ఎటువంటి ఉపశమన పరిస్థితులు లేవని తెలిపింది. డిసెంబరు 22, 2000న జరిగిన ఈ దాడిలో ఎర్రకోట ప్రాంగణంలో ఉన్న 7 రాజ్‌పుతానా రైఫిల్స్ యూనిట్‌పై చొరబాటుదారులు కాల్పులు జరిపారు. ఫలితంగా ముగ్గురు ఆర్మీ సిబ్బంది మరణించారు. పాకిస్తాన్ జాతీయుడు, నిషేధిత లష్కరే తోయిబా (ఎల్ఇటి) సభ్యుడు ఆరిఫ్‌ను దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.

## జగన్ ఓదార్పు యాత్ర కు సిద్ధం..?



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 12:

రాష్ట్రంలో టీడీపీ నేతలు, కార్యకర్తల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. వారం రోజులుగా జరిగిన వందలాది ఘటనల్లో వైస్సార్‌సీపీ కార్యకర్తలు తీవ్ర గాయాలపాలయ్యారు.పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టిస్తున్నారు. శిలాఫలకాలను ధ్వంసం చేస్తూ వైఎస్సార్ విగ్రహాలను కూలదోస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటి నుంచి దాడులు, దౌర్జన్యాలు, విధ్వంసాలు మొదలైనప్పటికీ ఫలితాల వెల్లడి తర్వాత పరిస్థితి శ్రుతిమించి పోయింది.ఎక్కడికక్కడ వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలను దారి కాచి దాడులు చేస్తున్నారు. గ్రామాల్లో ఇళ్లలోకి దూరి కొడుతున్నారు. వైయస్ఆర్‌సీపీకి ఓటు వేశారన్న అనుమానంతో సామాన్యులను సైతం కక్ష సాధింపుతో వేధిస్తున్నారు.తెనాలిలో వైయస్ఆర్‌సీపీ నేత కాళిదాసు సత్యంపై, పల్నాడు జిల్లా బట్లూరులో ఆర్ఎంపీ వైద్యుడు శివయ్యపై హత్యాయత్నం చేశారు.వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడుల గురించి ఇప్పటి వరకూ మీడియా ముందుకొచ్చి ఆవేదన వ్యక్తం చేసిన నేతలు ఇప్పుడు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్నారు.టీడీపీ నేతలపై ఫిర్యాదులు చేస్తున్నా సాక్ష్యాలు లేవంటూ పోలీసులు కేసులు పెట్టడం లేదని ఆరోపిస్తున్నారు వైసీపీ నేతలు. రాజమండ్రిలో జరిగిన విధ్వంసానికి సంబంధించి మొత్తం వీడియో పుటేజీలను అడిషనల్ ఎస్పీకి అందించారు మార్గాని భరత్. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిలాఫలకాన్ని టీడీపీ శ్రేణులు ధ్వంసం చేస్తున్న వీడియోలు, సీసీ టీడీ పుటేజీల ఉన్న పెన్ డ్రైవ్ ని.. సాక్ష్యాలుగా సమర్పించారు. టీడీపీ దాడిలో తలపగిలి గాయపడిన బాధితుడిని వెంటబెట్టుకుని అడిషనల్ ఎస్పీని కలిశారు భరత్.గతంలో ఇలాంటి విష సంస్కృతి రాజమండ్రిలో లేదని, టీడీపీ గెలిచిన తర్వాత ఇది మొదలైందని అన్నారు.ఇటీవల పార్టీ క్యాడర్ పై మరియు నేతలపై జరుగుతున్న దాడులతో బాధితులుగా మారిన వారిని పరామర్శించడానికి మరియు వారి అండగా నిలబడడానికి జగన్ సిద్ధంగా ఉన్నారని పార్టీ శ్రేణులు చెప్తున్నారు. అయితే అతి త్వరలోనే వారందరినీ పరామర్శించి భరోసా కల్పిస్తానని మాజీ సీఎం జగన్ వాళ్ళ పార్టీ నేతలతో అన్నట్లు సమాచారం. దాంతో జగన్ ఇంకొకసారి ఓదార్పు యాత్ర ప్రజలను కలుసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తుంది.

## చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపిన షర్మిల.!



## తెలుగు అకాడమీ కి లక్ష్మీపార్వతి రాజీనామా.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 12:

నందమూరి తారకరామారావు సతీమణి లక్ష్మీపార్వతి రాజీనామా చేశారు. ఏపీలో ప్రభుత్వం మారిన విషయం తెలిసిందే. దీంతో ఆమె సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఏపీ తెలుగు అకాడమి చైర్ పర్సన్‌గా పని చేస్తున్న ఆమె తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా లేఖను ప్రభుత్వానికి పంపారు. కాగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 24 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. దీంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ మేరకు మంత్రులంతా బాధ్యతలు స్వీకరించి పాలన సాగించనున్నారు. అయితే గత ప్రభుత్వంలో నామినేటెట్ పదవులు దక్కించుకున్న నేతలు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు రాజీనామా చేశారు. తాజాగా లక్ష్మీపార్వతి రాజీనామా చేశారు. గత ప్రభుత్వంలో లక్ష్మీపార్వతిని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలుగు అకాడమీ చైర్మన్‌ను చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ పదవికి రాజీనామా చేశారు.

# నారా చంద్రబాబు నాయుడు అనే నేను..

## -పీఎం మోడీ సమక్షంలో చంద్రబాబు ప్రమాణస్వీకారం.!



ఆంధ్ర ప్రగతి గన్నవరం జూన్ 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో గన్నవరం సమీపంలోని కేసరపల్లి లో ఏర్పాటు చేసిన వేదిక పైన కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిఐపిలు, సినీ రాజకీయ ప్రముఖుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు వేదికపై చీఫ్ సెక్రటరీ విజ్ఞప్తి మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుతో ప్రమాణస్వీకారం చేయించారు.. నారా చంద్రబాబు నాయుడు అనే నేను అంటూ.. ఆయన చెప్పగానే ప్రజలంతా జయజయ ధ్వానాలు చేశారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసంతో పనిచేస్తానని భారత దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడతానని, నా కర్తవ్యాన్ని అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణం.. సంతోషంలో అభిమాన గణం భయంగాని రాగద్వేషాలు గాని లేకుండా ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక వేదిక పైన చంద్రబాబు నాయుడు.. నారా చంద్రబాబు నాయుడు అనే నేను అనే క్షణం కోసం ఎదురు చూసిన అభిమానుల కోరిక తీరింది. సభా ప్రాంగణం అంతా సంతోషంతో కూడిన కేరింతలతో మారుమోగిపోయింది. ప్రధాని మోడీతో పాటు అతిరథ మహారధుల సమక్షంలో చంద్రబాబు ప్రమాణం భారత ప్రధాని నరేంద్ర మోడీ హెూం శాఖ మంత్రి అమిత్ షా తో పాటు ఇతర రంగాల అతిరథ మహారధులు, మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజనీకాంత తదితరులు ఉన్నారు. అందరి సమక్షంలో చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. వేదికపై చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కళ్ళలో ఆనందం కనిపించింది, ముఖ్యమంత్రిగా తన కర్తవ్యాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వహిస్తానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం కృషి చేస్తానని చంద్రబాబు ప్రమాణం చేశారు.ఏపీ సీఎం ప్రమాణ స్వీకారం.. దేశం యావత్తు తిలకించిన ఆసక్తికర ఘట్టం అంతకు ముందు చంద్రబాబు గన్నవరం విమానాశ్రయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికారు. టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు, మరో 24 మంది నేడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఘట్టం తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాదు దేశం యావత్తు ఆసక్తిగా తిలకిస్తుంది.

# కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను..

## రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత ప్రమాణ స్వీకారం.!



ఆంధ్ర ప్రగతి గన్నవరం జూన్ 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో ప్రాంగణంలోని వారంతా లేచి నిలుచుని చప్పట్లతో అభినందనలు తెలియజేశారు. జయజయ ధ్వానాలతో ప్రాంగణం మారుమోగిపోయేలా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ప్రమాణం .. మార్మోగిన సభా ప్రాంగణం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పవన్ కళ్యాణ్ కూడా ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎంగా అవకాశం పక్కా అంటున్నారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేడు గన్నవరంలోని కేసరపల్లిలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార సభా వేదికగా కొణిదల పవన్ కళ్యాణ్ అనే నేను అంటూ ప్రమాణస్వీకారం మొదలుపెట్టిన వెంటనే సభాప్రాంగణం అంతా మారుమోగిపోయింది.అన్న చిరంజీవి కాళ్ళకు నమస్కరించిన పవన్ కళ్యాణ్ అక్కడి పరిసర ప్రాంతాలన్నీ దద్దరిల్లాయి. పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని వేదికపై నుండి తిలకించిన సోదరుడు మెగాస్టార్ చిరంజీవి పట్టరాని సంతోషంతో ఉక్కిరిబికిరయ్యారు . తన తమ్ముడి కష్టానికి తగిన ఫలితం దక్కిందని మెగాస్టార్ సంతోషించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వేదికపై ఆసీనులైన అతిథులందరికీ నమస్కరించిన పవన్ కళ్యాణ్ తన సోదరుడు మెగాస్టార్ చిరంజీవి వద్దకు వెళ్లి కాళ్లకు నమస్కరించి తన సంస్కారాన్ని తెలియజేశారు. ఒకప్పుడు జీరో అన్నారు.. ఇప్పుడు దేశం మొత్తం మర్మోగిపోయే హీరో పవన్ కళ్యాణ్ ను గుండెలకు హత్తుకున్న చిరంజీవి తన అన్న పట్ల తనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. దీంతో పవన్ కళ్యాణ్ ను చిరంజీవి ప్రేమగా దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకున్నారు. ఈ దృశ్యం ప్రతి ఒక్కరినీ ఉద్వేగానికి గురి చేసింది. రాజకీయాల్లో అడుగుపెట్టిన నాటినుండి పవన్ కళ్యాణ్ ఎన్నో కష్టనష్టాలను చవిచూసి ఫైనల్ గా మంత్రి కావడం ప్రతి ఒక్కరికి సంతోషం కలిగించింది.తనను అవమానించిన వారికి సమాధానం చెప్పిన పవన్ కళ్యాణ్ ఒకప్పుడు ఎమ్మెల్యేగా అసెంబ్లీ గేటు కూడా తాకనీయబోమని పవన్ కళ్యాణ్ ను అవమానించిన వారందరికీ తాను సాధించిన విజయంతో సమాధానం చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సీజేఐ ఎన్వి రమణ తదితరులు అలాగే సూపర్ స్టార్ రజనీకాంత్, మెగాస్టార్ చిరంజీవి సమక్షంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రమాణం చేశారు.

# భావోద్వేగం.. ఆనందభాష్పాలతో చెమ్మగిల్లిన ఉద్విగ్నక్షణం.!




ఆంధ్ర ప్రగతి గన్నవరం జూన్ 12: కార్యకర్తల కేరింతలు, హెూరెత్తిన చప్పట్ల మధ్య.. 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు నారా చంద్రబాబు నాయుడు.. "నారా చంద్రబాబు నాయుడు అనే నేను.." అంటూ ఆయన ప్రమాణం మొదలెట్టగానే సభా ప్రాంగణమంతా జయజయధ్వానాలతో హెూరెత్తిపోయింది.కేసరపల్లి ఐటి పార్క్‌లో ప్రమాణ స్వీకార మహెూత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ఎన్డీయే నేతలు, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత చంద్రబాబు నాయుడుకి ప్రధాని మోదీ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పారు. ఈ సమయంలో చంద్రబాబులో ఉద్వేగం చాలా చాలా స్పష్టంగా కనిపించింది. బాబు వెన్నుతడుతూ మోదీ ప్రశంసాపూర్వకంగా చెప్పిన మాటలకు.. ఆయన కళ్లు చెమర్చాయి. ఆనందాన్ని ఆపుకోలేకపోయారు. మోదీకి ధన్యవాదాలు చెప్పి చంద్రబాబు తిరిగి తన స్థానానాకి వెళ్లే వరకూ వేదికపై ఓ అపూర్వ సన్నివేశం కనిపించింది.మళ్లీ ముఖ్యమంత్రిగానే గౌరవ సభలో అడుగుపెడతానని చేసిన ప్రమాణం నిజమైన వేళ.. కుటుంబ సభ్యులు, వేలాది మంది అభిమానుల సమక్షంలో ప్రమాణం చేస్తున్న వేళ.. ఈ భావోద్వేగ సన్నివేశం చాలా స్పెషల్ అనే చెప్పాలి. చావోరేవో అన్నట్టుగా జరిగిన ఎన్నికల రణక్షేత్రంలో అత్యంత భారీ మెజార్టీతో కూటమి విజయం సాధించడం.. ఇప్పుడు అతిరథ మహారథుల సమక్షంలో ప్రమాణస్వీకార ఘట్టం జరగడంతో.. 3 పార్టీల నేతలు, అభిమానుల్లో సంబరాలు మిన్నంటాయి.

# గుండెల నిండా సంతోషం



- పవన్ ప్రమాణ స్వీకారంపై చిరంజీవి స్పందన
- ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కల్యాణ్
- హాజరైన చిరంజీవి, రామ్ చరణ్, ఇతర కుటుంబ సభ్యులు
- పవన్ ఏపీ మంత్రి కావడం పట్ల గర్వంగా ఉందన్న చిరంజీవి
- పవన్ విజయం 100 శాతం చారిత్రాత్మక విజయమన్న రామ్ చరణ్

ఆంధ్ర ప్రగతి గన్నవరం జూన్ 12: తన తమ్ముడు పవన్ కళ్యాణ్ ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. గుండెల నిండా సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉందన్న భరోసా కలుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో సమర్థులు, సుదీర్ఘ పాలనా అనుభవం, శక్తిసామర్థ్యాలు ఉన్న నాయకులు వచ్చారని కొనియాడారు. పాత-కొత్త కలయికలో ఈ మంత్రివర్గం చాలా చాలా బాగుందని కితాబునిచ్చారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని ఇప్పుడు చూస్తారని చిరంజీవి ధీమా వెలిబుచ్చారు. తన తమ్ముడు ఏపీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల గర్వంగా అనిపిస్తోందని అన్నారు. ఎంతో కష్టపడిన తర్వాత వచ్చిన విజయం కావడంతో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వంలో తన పాత్రను సమర్థంగా నిర్వర్తించగలడని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తాడని తమ్ముడిపై నమ్మకం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా మీడియాతో మాట్లాడతారు. ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తమకు ఇది మహెూజ్వలమైన రోజు అని అభివర్ణించారు. పిఠాపురంలో తన బాబాయ్ పవన్ కళ్యాణ్ సాధించింది 100 శాతం చారిత్రక విజయం అని రామ్ చరణ్ అభిప్రాయపడ్డారు. ఏపీలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అంతా మంచే జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపిన షర్మిల.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 12: ఏపీ నూతన సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి అధినేత, చంద్రబాబు కు ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు లేఖ విడుదల చేశారు.'చారిత్రాత్మకమైన మెజారిటీతో మిమ్మల్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజల ఆశయాలకు, నమ్మకాలకు అనుగుణంగా, రాష్ట్ర అవసరాలను, కఠిన సవాళ్ళను దృష్టిలో పెట్టుకుని, సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతలను మిళితం చేసి ఇకపై ప్రజారంజక పాలన అందిస్తారని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా, గడిచిన వారంరోజుల్లో, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుండీ, అటు వైసీపీ నేతలు, కార్యకర్తల మీద, ఇటు డా వైఎస్ రాజశేఖర రెడ్డిగారి విగ్రహాల మీద జరుగుతున్న దాడులు మమ్మల్ని ఎంతగానో కలచివేశాయి. వారు చేసారని మీరు, మీరు చేసారని భవిష్యతులో మళ్ళీ వాళ్ళు, ఇలా ఈ పగలకు, ప్రతీకారాలు అంతు ఉండదు, సభ్యసమాజంలో, ప్రజాస్వామ్యంలో వీటికి చోటు లేదు, ఉండకూడదు. ఎన్నో తీవ్రమైన సవాళ్ల మధ్య రాష్ట్ర పునర్నిర్మాణం వేగంగా, నిబద్ధతతో జరగాల్సిన ఈ సమయంలో, ఇటువంటి హేయమైన చర్యలు, దాడులు, శాంతిభద్రతలకు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రగతికి, పేరుకు, అందివచ్చే అవకాశాలకు కూడా తీవ్రమైన విఘాతం కలగజేస్తాయని తెలియజేస్తున్నాము. గడచిన ఐదేండ్లలో జరిగిన విశృంఖల పాలన, దానివలన అన్ని విధాలుగా నాశనమైన రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలోపెట్టి ముందుకు తీసుకునివెళతారని ప్రజలు మీకు ఈ తీర్పు ఇచ్చారు. దానికి అనుగుణంగా నడుచుకుని, వైస్సార్ గారి విగ్రహాల మీద దాడులు, ప్రతిపక్షాల మీద ప్రతీకార చర్యలు ఇకపై జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. మీకున్న అనుభవముతో, మీరు పెద్దమనసు, నిస్పాక్షికత చూపుతూ, పరిస్థితులను చక్కదిద్దుతారని అనుకుంటున్నాము. ఇటువంటి ప్రతీకార రాజకీయాలు, సంస్కారం, విచక్షణకు తావులేని చేష్టలతో మీ పేరుకు, ప్రతిష్టకు, పాలనకు మచ్చ రాకూడదని కోరుకుంటున్నాము అని లేఖలో పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రగతి కోసం కాంగ్రెస్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని తెలియజేసుంటున్నాను. ఈ సందర్భంగా, మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజారంజకంగా సర్కారు పాలన సాగేలా చూడటంలో మీరు ప్రత్యేక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నాం. నేడు ప్రమాణ స్వీకారం చేసిన ఇతర మంత్రులందరికీ మా శుభాకాంక్షలు' అంటూ లేఖలో పేర్కొన్నారు.

# 34 మంది అప్కాస్ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరం

## -లక్షలు చెల్లించి చేరాం...తొలగిస్తారని ఆందోళన.



- ◆లాబపడ్డ ఇద్దరు పిఏ లు,ఒక ఆటెండర్,ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఒక ద్వితీయ స్థాయి నాయకుడు.
- ◆ఉద్యోగాలు తొలగిస్తే డబ్బులు తీసుకున్నవారి ఇంటి వద్ద ధర్నాలు చేస్తాం.
- ◆అయిదు ఏళ్లలో మున్సిపాలిటీలో చేరిన వారి వివరాలు గోప్యం.
- ◆మున్సిపాలిటీలో కీలకంగా మారిన కంప్యూటర్ ఆపరేటర్లు.
- ◆వినయ విధేయతలు కల్గిన 14 మందికే జీతాలు పెంపులో మతలబు ఏంటో.
- ◆రెండునెలల క్రితం చేరిన వారి లిస్ట్ చూడండి.
- ◆ఒకనెల జీతం తీసుకున్న 34 మంది.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**

నంద్యాల మున్సిపాలిటీలో వివరాలు గోప్యం, గోప్యం.మీడియా,కౌన్సిలర్స్ అడిగినా వివరాలు గొప్యంలో ఉంచడంలో మర్మం దేవుడికే తెలియాలి.అయిదు ఏళ్లలో దాదాపు 100 మందిని పనిలోనికి తీసుకున్నట్టు సమాచారం. విధంగా ఈ రోజు వారిలో 34 మంది రెండునెలల క్రితం చేరిన వారి పేర్లు,సెల్ నెంబర్లు మీరే గమనించండి.ఇలా దాదాపు నూరు మందిని చేరినా వారు ఎక్కడ పనిచేస్తున్నారు,వారి వివరాలు అడిగితే అంతా గోప్యం. సార్వత్రిక ఎన్నికలకు ముందు లక్షలు ఇచ్చి చేరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మొదటి జీతం తీసుకున్న వారు రెండవహితం తీసుకోవడానికి సిద్దంగా ఉన్న,ప్రభుత్వం మారడంతో మా ఉద్యోగాలు ఉంటాయి ఓడిపోతాయే అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బహిరంగంగా చెప్పడానికి ఇబ్బందులు పడుతున్న వారు ఒకానొక సమయంలో మాత్రం మా ఉద్యోగాలు పోతే డబ్బులు ఇచ్చిన వారి ఇంటి ముందు ధర్నాలు చేస్తామని చెప్పుకొస్తున్నారు.వివరాల్లోకి వెళితే 2019 లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.మున్సిపాలిటీలో సిబ్బంది తక్కువగా ఉండడంతో అంచలంచెలుగా చిరు ఉద్యోగాల్లో దాదాపు నూరు మంది చేరారు. నాణ్యానికి ఒక వైపు మాత్రమే ఇది.రెండో వైపు వారి ఉద్యోగాలు రావడానికి కార్యాలయంలో పని చేస్తున్న ఇద్దరు పిఏ లు,ఒక అటెండర్,ఒక కంప్యూటర్ ఆపరేటర్,ఒక ద్వితీయ స్థాయి నాయకుడు ప్రధాన పాత్ర పోషించిన తెలుస్తోంది.ఇద్దరు పిఏ లు వారి అప్లికేషన్స్ పూర్తి చేసే పని వారిది.ఆటెండర్ పాత్ర వారి వద్ద డబ్బు వసూలు చేయడం ఆయన పాత్ర,కంప్యూటర్ ఆపరేటర్ పాత్ర అప్కాస్ లో పేర్లు నమోదు చేయడం ఆయన పని,ద్వితీయ స్థాయి నాయకుడు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆయన పాత్ర ఇలా అన్ని పాత్రలు రక్తికట్టించి ఒక్కొక్కరి వద్ద దాదాపు 3 లక్షలు ఎవరి వాట,వారు తీసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరో వైపు 3 లక్షలే కాకుండా ఆప్కాస్ లో పేరు నమోదు చేయడానికి ఆయనకు సపరేటు రేటు ఫిక్స్ చేసినట్లు సమాచారం.గుట్టుగా సాగిన వ్యవహారం అంతా తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలిసిపోవడంతో పూర్తి సమాచారం ను తెలుసుకోవడానికి ఒక సీనియర్ నాయకుడికి అప్పగించినట్లు తెలుస్తోంది.ఆ నాయకుడు పూర్తి సమాచారం సేకరిస్తుండడంతో అందరికీ వణుకు మొదలైంది. ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపాలిటీ పై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది.మున్సిపాలిటీలో దాదాపు 30 మంది సీనియర్లు ఉన్నా వినయ విదేయత కల్గిన 14 మంది కి మాత్రమే జీతాలు పెంచడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆరోపణలు ఉన్న అందరి పై చర్యలు తప్పవని తెలుస్తోంది.కె.ఎస్.కె.న్యూస్ మొదటి లిస్ట్ మి ముందుకు తీసుకొచ్చింది.మిగతా వారి వివరాలు త్వరలో మి ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది.అప్పులు చేసి లక్షలు ఇచ్చి ఉద్యోగాల్లో చేరిన వారి పరిస్థితి తలుచుకుంటే .కష్టపడి పనిచేసిన అధికారులకు మాత్రం చేతికి చిప్ప,మధ్య దళారులుగా పనిచేసిన వారికి లక్షల్లో ఆదాయం.అదృష్టం అంటే ఇదేనేమో.నేతలు,అధికారులు సీరియస్ గా తీసుకుంటే అసలు విషయాలు బయటపడతాయి.

---

## విత్తనాలు సబ్సిడీ ధరకు ప్రభుత్వమే రైతులకు అందించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జోన్ 12:
నంద్యాల జిల్లాలోని రైతులకు సబ్సిడీ ధరకు ప్రభుత్వమే మొక్కజొన్న, వరి, ప్రత్తి విత్తనాలు సరఫరా చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ రాహుల్ కుమార్ రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐదు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, ఉపాధ్యక్షుడు వి. సుబ్బరాయుడు, రైతు నాయకులు శివరాం రెడ్డి, అంబయ్య, శేఖర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అధికారులు ప్రస్తుతం జీలుగ, పిల్ల పెసర,కందులు, వేరుశనగ విత్తనాలను మాత్రమే సరఫరా చేస్తున్నారని, అవి కూడా జిల్లా రైతాంగానికి సరిపడినన్ని ఇవ్వడం లేదన్నారు. వర్షాలు సకాలంలో పడడంతో మొక్కజొన్న విత్తనాల కోసం రైతాంగం ప్రైవేటు విత్తనాల అంగళ్లు చుట్టూ తిరుగుతున్నారని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక రేట్లకు కొనుగోలు చేసి , అవి నాణ్యమైన ఓ కావో అర్థం కాని, దిక్కుతో చని పరిస్థితిలో రైతాంగం ఉన్నారన్నారు. అలాగే వరి నారుమల్లు పోయుటకు ఎన్డీఎల్ ఆర్ 7,, బిపిటి 5204 రకం వరివిత్తనాల కోసం ప్రైవేట్ వ్యాపారస్తులు మరియు గ్రామాల్లోని రైతుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేస్తూ నష్టపోవుచున్నారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యంచేసుకొని జిల్లా వ్యవసాయ అధికారుల ద్వారా అన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల నుండి రైతులకు అవసరమైనన్ని, నాణ్యమైన వరి, ప్రత్తి, మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. అలాగే వ్యవసాయ అధికారులు జిల్లాలోని వివిధ మండలాలకు కేటాయించిన కోటాలో సగభాగం కూడా పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగా విత్తనాలు రైతులకు చేరడం లేదు అన్నారు. గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులు



సకాలం లో రైతాంగానికి విత్తనాలు అందించేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు. గత సంవత్సరం కరువు పరిస్థితి వల్ల ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిన మండలంలో దేవాలయ భూములు కౌలుకు తీసుకున్న రైతాంగానికి ఈ సంవత్సరం కూడా వారికి ఎలాంటి కౌలు లేకుండా ఆ భూములు కౌలుకు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే చాలా చోట్ల మినుము, మొక్కజొన్న పంటలు వేసినందువల్ల అవసరమైన రసాయనిక మందులు ఎరువులను రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు.

## ఆత్మకూరు టూ కర్నూలు జాతీయ రహదారి పనులు వేగవంతం చెయ్యాలి.

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీజిల్లా నాయకుడు గాలి రవిరాజ్.**




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూన్ 12:
ఆత్మకూరు టూ కర్నూలు కు వెళ్లే జాతీయ రహదారి పనులు నత్త నడకన సాగుతుందని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. జాతీయ రహదారి పనులను పరిశీలించిన ఆయన పనులను వేగవంతం చేసి ప్రజలను ట్రాఫిక్ నుండి విముక్తి పరచి సుఖ ప్రయాణం కొనసాగించేలా పనులను వేగవంతం చెయ్యాలని వారు అధికారులను కోరారు.

## విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 12:
నంద్యాల మండలంలోని విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నంద్యాల వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. బుధవారం నంద్యాల మండలంలోని విత్తన శుద్ధి కేంద్రాలైన బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్ మరియు జైదీప్ సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలో భాగంగా మొదటగా విత్తన శుద్ధి కేంద్రంలో వరి విత్తనం ప్రోసెసింగ్ విదానాన్ని మరియు ప్యాకింగ్ విదానాన్ని పరిశీలించడంజరిగింది. తర్వాత విత్తనశుద్ధి కేంద్రంలోని అన్ని రిజిస్టర్లు తనిఖీ చేసి యజమానులు అందరూ కచ్చితంగా ఫౌండేషన్ రిజిస్టర్ మరియు బ్రీడర్ రిజిస్టర్ నిర్వహించాలని పలు





సూచనలు చేయడం జరిగింది.తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి,నంద్యాల వారు మాట్లాడుతూ ప్రోసెసింగ్ చేసుకునే వారు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని ప్రాసెస్సింగ్ ప్లాంట్ రిజిస్టర్ , డిస్పాచ్ రిజిస్టర్ బ్రీడర్ రిజిస్టర్ కచ్చితంగా సక్రమంగా నిర్వహించాలని, అదేవిధంగా విత్తనాలు ప్రోసెసింగ్ చేసేప్పుడు కల్తీలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అదేవిధంగా ప్యాకింగ్ చేసేప్పుడు కూడా ఒక రకంలో ఇంకో రకం విత్తనాలు కలవకుండా జాగ్రత్త పడాలని, విత్తన బాగ్స్ పై ఆ రకం ప్రమాణాలు అన్ని ఉండేలా చూస్కోవాలని చెప్పడం జరిగింది. విత్తన చట్టం 1966 కి అనుగుణంగా వ్యాపారం చేసుకోవాలని లేనిచో విత్తన చట్టం 1966. ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.తనిఖీలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ శేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పాల్గొనడం జరిగింది.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి.

**-వైద్యాధికారి కె.దివ్య.**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూన్ 12:
వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా సీజనల్ వ్యాధులు పై శిరివెళ్ళ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి దివ్య వైద్య సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు.మండల కేంద్రంలోని స్థానిక పి.హెచ్.సి పరిధిలోని ప్రతి ఇంటిని ఎ.ఎన్.ఎం లు , హెల్త్ అసిస్టెంట్ లు , ఎం.ఎల్.హెచ్.పి లు సందర్శించి ప్రజలకు అవగాహన వర్షాకాలం మొదలవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని దివ్య ఆరోగ్య సిబ్బంది కి సూచించారు. బుదవారం నాడు పిహెచ్సి లో వైద్య సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దోమలు ఎక్కువగా ఉండే ప్రదేశాలను ప్రజలు నిర్వీర్యం చేయాలన్నారు. మురుగు కాలువలలో నీటిని నిల్వ ఉండకుండా కాలువలను శుభ్రం చేసుకొని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని తెలియజేశారు. పనికిరాని తొట్టెలు గానీ , టైర్లల్లో నీటీ నిల్వ వల్ల దోమలు గుడ్లు పెట్టి అధికంగా వ్యాప్తి చెంది వాటి వల్ల మలేరియా , టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. ప్రజల సహకారంతో ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ నీటిని నీల్వ ఉంచకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా అనారోగ్యంగా కనిపించిన వారి ఆరోగ్య స్థితిగతులను గమనించి వెంటనే పీహెచ్సీకి రెఫర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి , ఎ.ఎన్.ఎం లు , ఎమ్.ఎల్.హెచ్.పి లు , ఆశా వర్కర్లు , వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ సేవలు చిరస్మరణీయం.

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 12:** స్వాతంత్ర్య సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు పాలకోడేటి శ్యామలాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# కాశీపురం ప్రభాకర్ రెడ్డి కి కుప్పం రెడ్డమ్మ అవార్డు




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:** నంద్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, రచయిత కాశీపురం ప్రభాకర్ రెడ్డికి కుప్పం రెడ్డెమ్మ స్మారక రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. ప్రభాకర్ రెడ్డి రాసిన "మేడం. సి " అనే నవలకు గాను ఈ అవార్డు ఇచ్చారు. ఈ రోజు చిత్తూరు లో చిత్తూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో రెడ్డమ్మ ట్రస్ట్ అధ్యక్షురాలు డా కె. రామలక్ష్మి ఈ అవార్డు అందించారు. క్రికెట్ నేపథ్యంలో వచ్చిన ఈ నవల లో రాయలసీమ సంస్కృతి గొప్పదనాన్ని అద్భుతంగా వివరించారని వక్తలు పేర్కొన్నారు. రచయిత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం ఏడాది కాలం లోనే మూడు ముద్రణలకు నోచుకుని పాఠకులను విశేషంగా అలరిరిస్తోంది అని అన్నారు. నంద్యాల జిల్లా లోని కుకూ ఎఫ్ఎం లో ప్రసారం అవుతోన్న మొట్ట మొదటి నవల మేడం.. సి. అని కేవలం 40 రోజుల్లో దాదాపు 10వేల మంది శ్రోతలు వినడం ద్వారా రికార్డు సృష్టించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు కట్టమంచి బాల కృష్ణా రెడ్డి, ప్రముఖ రచయితలు ముని సురేష్ పిళ్ళే, ఎం ఆర్ అరుణ కుమారి, రోహిణి వంజారి, డా సుగుణ రావు, నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే గౌరవాధ్యక్షులు ఎం. జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:

మన ప్రభుత్వం హాస్పటల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించామని ఒప్పంద నిబంధనకు వ్యతిరేకంగా మార్చి ఏప్రిల్ మే నెలలో వేతనాలు చెల్లించకుండా గత మూడు నెలలు నుండి ఆర్థిక అప్పుల బాధల్లో తిని తిరగనక కార్మికులు తమ పని కొనసాగించుకుంటూ జీవనం గడుపుతున్నారు అలాగే ప్రావిడెంట్ ఫండ్ కార్మికుల భీమా చెల్లింపు సక్రమంగా అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని కార్మిక చట్టం ప్రకారం కనీస సౌకర్యాలు యూనిఫామ్ వారాంతపు విశ్రాంతి దినములు 8 పండగ జాతీయ సెలవులు 15 వేతనం కూడిన సెలవులు దొరకడం లేదు తదిత సౌకర్యాలు జరుపటం లేదు కావున ఈ దినం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కి మెమరాండం ఇవ్వడం జరిగింది దీనిపైన మేడం గారు స్పందించి వెంటనే కాంట్రాక్ట్ తో మాట్లాడి వీరికి జీతాలు ఇప్పిస్తానని ఆమె హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసులు యూనియన్ జిల్లా అధ్యక్షులు సుశీలమ్మ మరియు కార్మికులు రాణి లక్ష్మీ సావిత్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

# కర్నూలు జిల్లాలోని వైసీపీ బాధితులకు న్యాయం చేయాలి.

### "-అన్న వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్.

ఆంధ్ర ప్రగతికర్నూలు,జూన్ 12:

నూతన ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలోని వైసీపీ బాధితులకు న్యాయం చేయాలని సీనియర్ జర్నలిస్టు ,అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ డిమాండ్ చేశారు. అధికారం అండతో రాష్ట్రవ్యాప్తంగా విర్ర వీగిన వైసిపి నాయకులు కర్నూలు జిల్లాలో మైనార్టీలను టార్గెట్ చేసుకొని తీవ్రంగా వేధించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో అందరికంటే ఎక్కువగా నష్టపోయిన,అతిపెద్ద వైసిపి బాధితుడినీ తానేనని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీని రద్దు చేయాలని కోరుతూ తమ పార్టీ అధినేత మహబూబాషా తో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినం దుకు గత ఐదేళ్లుగా కర్నూలు జిల్లాలోని వైసీపీ మూకలు, తనను తీవ్రంగా వేధింపులకు గురి చేశారన్నారు. తన స్థలాన్ని కబ్జా చేసి గుడిసె నిర్మించి ,సిలువ ఏర్పాటు చేసి చర్చి పేరుతో సెంటిమెంట్ గొడవలను ఉసిగొలిపారన్నారు. తన స్థలాన్ని కబ్జా చేసిన వైసిపి నాయకులు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అండతో తనపైనే అనేక అక్రమ కేసులు బనాయించి మానసికంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. తన కేబుల్ టీవీ ఛానల్ ను మూయించి, ఆర్థికంగా నష్టపోయేలా చేశారన్నారు. నిత్యం తనను నీడలా వెంటాడి హత్య చేసేందుకు కుట్ర పన్నారని




ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉందని పోలీసు శాఖ ఎన్ని నివేదికలు ఇచ్చినా కూడా తనకు గన్మెన్లు ఇవ్వకుండా వైసిపి నేతలు అడ్డుకొని తనను మానసికంగా హింసించారని అబ్దుల్ సత్తార్ ఆరోపించారు.మొక్కవోని ధైర్యంతో తాను వైసిపి కుట్రలను అధిగమించి ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను పోటీకి దింపి కూటమి అభ్యర్థులకు పరోక్షంగా మద్దతు ఇచ్చామన్నారు. టిడిపి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ పార్టీ చేసిన మేలును గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు.

నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకోవడానికి వైసిపి నేతల వేధింపులే కారణమని గుర్తు చేశారు .గోనెగండ్లలో మైనార్టీ యువతి హాజీరాబీ హత్యకు కూడా వైసీపీ మూకలే కారణమని విమర్శించారు. హాజీరా బికి న్యాయం కోసం నోరు విప్పిన ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ సలాం ను సైతం వైసీపీ నాయకులు తీవ్రంగా వేధించి అక్రమ కేసులో జైలుకు పంపారని విమర్శించారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా వైసిపి నాయకుల వల్ల అధిక శాతం ముస్లింలే బాధితులుగా ఉన్నారని ,ముస్లింలే అధికంగా నష్టపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని వైసీపీ నాయకులు, కార్యకర్తలు వల్ల నష్టపోయిన ముస్లిం కుటుంబాకు , అన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు తగిన విధంగా న్యాయం చేసి ఆదుకోవాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బిజెపితో పొత్తులో ఉన్నా కూడా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో ఏకపక్షంగా, గంపగుత్తగా కూటమికి ఓటేసిన ముస్లిం సోదరులను చంద్రబాబు ధైర్యం కలిగించాలన్నారు.నూతన ప్రభుత్వం టిడిపి ఎమ్మెల్యేలు ముస్లింలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ముస్లింలకు మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన పార్టీ తరపున ఎన్నికల్లో పోటీచేసిన ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలుస్తానన్నారు . ఆయన ఆదేశిస్తే టిడిపిలో కూడా చేరుతామన్నారు.

# యాలూరు గ్రామంలో గ్రామ సెక్రెటరీ నిర్లక్ష్యం వల్ల ఇల్లు కోల్పోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలి : సిపిఐ

### పంచాయతీ సెక్రెటరీ సుబ్బారావు తక్షణమే విధుల నుండి తొలగించాలి.

**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జూన్ 12:**

గోస్పాడు మండలం యాలూరు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ యాలూరు సుబ్బారావు నిర్లక్ష్యం వల్ల చెన్నయ్య లక్ష్మీదేవి దంపతులకు చెందిన ఇల్లు కూలడం వల్ల వేల రూపాయల నష్టపోయిన దంపతులను ఆదుకొని ఇందుకు బాధ్యులేనా పంచాయతీ సెక్రెటరీ చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ సిపిఐ మండల సహాయ



కార్యదర్శి జిలాని భాష కూలిపోయిన ఇంటిని పరిశీలించి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ. యాలూరు గ్రామంలో చెన్నయ్య లక్ష్మీదేవి దంపతులకు కలిగిన ఇంటి స్థలములో పక్కనే ఉన్న ఇంటివారు తన పునాదుల్లోకి బాత్రూమ్ కోసము గుంతలు తవ్వడం వల్ల ఆ గొయ్యిలోని నీళ్లు ఇంటి పునాదుల్లో కి పోవడం తో ఇల్లు కూలిపోతుందని గత కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ యాలూరు సుబ్బారావు ఎన్నోసార్లు విన్నవించినా చెవిటోడు ముందర శంఖం ఊదినట్టు ఏం పట్టించుకోకపోవడం వల్ల నేడు ఇల్లు కూలిపోవడం జరిగిందని ఇప్పటికైనా మండల అధికారులు ఎంపీడీవో ఆ ఇంటిని సందర్శించి కూలిపోవడానికి కారణాలు పరిశీలించి నిర్లక్ష్యం ఇచ్చిన పంచాయతీ సెక్రెటరీ ని చట్టపరమైన చర్య చేపట్టాలని లేనిపక్షంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద చెన్నయ్య లక్ష్మీదేవి దంపతులు వాళ్ళ కుటుంబము నిరాహార దీక్షలు కూర్చొని పోరాటం నికి సన్నద్ధం అవుతున్నారాని పై నాయకులు హెచ్చరించారు.

# కాశ్మీర్ ఆర్మీ బేస్ పై ఉగ్రవాదుల దాడికి సిపిఐ (యం యల్) లిబ రేషన్ పార్టీ ఆధ్వర్యంలో కోవొత్తులతో నిరసన.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:

కాశ్మీర్ లో ఆర్మీ బేస్ పై ఉగ్రవాదుల దాడికి నిరసనగా నంద్యాల పట్టణం లో సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో చనిపోయిన జవాన్ లకు ఆత్మశాంతి కలుగాలని కోవొత్తుల ప్రదర్శన నిర్వహించారు అనంతరం గాలి రవిరాజ్ మాట్లాడుతూ.. కాశ్మీర్లో మళ్ళీ ఉగ్రవాదులు దాడులు చేయడం శోచనియమని ఈ దాడుల్లో చనిపోయిన జవాన్ లకు కేంద్ర ప్రభుత్వం యాభై లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు ఉగ్రవాదుల చేతుల్లో చనిపోయిన జవానులకు ఆత్మ శాంతి కలగాలని ఉగ్రవాదం నశించాలన్నారు దోడా జిల్లా లోని చాతర్ గల ప్రాంతంలో ఆర్మీ పోలీసులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన చెక్ పాయింట్లపై మంగళవారం రాత్రి ఉగ్రవాదులు దాడి చేశారు ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఇక భద్రతా బలగాల



కాల్పులలో ఒక ఉగ్రవాది హతం కాగా ఒక వ్యక్తి గాయపడ్డారని ఈ దాడికి సంబంధించిన వివరాలను జమ్మూ కాశ్మీర్ ఎడిజిపి ఆనంద్ జైన్ మీడియా కు వెల్లడించారని వారు తెలిపారు కత్తువా జిల్లా లోని సైదా సుఖల్ గ్రామం పై సోమవారం సాయంత్రం దాడి చేసిన ఉగ్రవాదుల జాడ కోసం భద్రత దళలు సెర్చ్ ఆపరేషన్ జరుపుతుండగా ఈ దాడి జరిగిందని ఉగ్రవాదుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్టు వారు తెలిపారు ఉగ్రవాదుల ఎరివేత కోసం అదనపు బలగాలు చాతర్ గల ప్రాంతానికి చేరుకున్నట్లు ఆనంద్ జైన్ తెలిపారన్నారు. మూడు రోజుల వ్యవధిలో కాశ్మీర్లో జరిగిన మూడో ఉగ్ర దాడిని ఇంతకు ముందు రిసియా కథువాలతో ఇదే తరహాలో దాడులు జరిగాయాన్నారు కాశ్మీర్ లోని వైశ్నో దేవి ఆలయానికి వెళ్తున్న యాత్రికుల బస్సు పై రియాసి జిల్లాలో ఉగ్రవాదుల కాల్పులకు పాల్పడిన ఘటన లో బస్సు లోయలో పడిపోయి పది మంది ప్రాణాలు కోల్పోయారని లోయలో పడిన బస్సు పై అరగంట పాటు కొండపై నుండి ఉగ్రవాదులు బులెట్ల వర్షం కురిపించారు ఈ ఘటనకు పాల్పడిన కొద్దీ గంటలోనే సోమవారం రోజు కథువా లోని హిరా నగర్ సెక్టర్లో అంతర్జాతీయ సరిహద్దుకు సమీపాన వున్న సైదా సుఖ్ ల్ గ్రామం పై ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు ఈ దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా ఇద్దరు గాయపడ్డారు సైన్యం జరిపిన కాల్పులో ఒక ఉగ్రవాది హతమయారన్నారు ఈ కార్యక్రమం లో మహిళలు పాల్గొన్నారు.

# నంద్యాల అన్నా క్యాంటీన్ లో టివి మాయం..?

### -సిబ్బందిపై అనుమానాలా.? -ప్రభుత్వం మారడంతో అధికారులు గుర్తించారా.?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 12:**

తెలుగుదేశం ప్రభుత్వం హయంలో పేదలకు తక్కువదరకు టిఫిన్,భోజనం అందించాలని అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేశారు.క్యాంటీన్ లో తక్కువ ధరకు టిఫిన్ ,భోజనం ఏర్పాటు చేయడంతో పేదప్రజల కు వరంగా మారింది. పేదవారు, విద్యార్థులు,మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడింది.తెలుగుదేశం ప్రభుత్వ హయంలో నంద్యాలలో ఆర్టీసి బస్టాండ్,ఎన్టీఆర్ కాంప్లెక్స్,ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేశారు.నంద్యాల ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఉన్న అన్నా క్యాంటీన్ లో ప్రభుత్వ పథకాలు ప్రజలు తెలుసుకునే వీలుగా అప్పట్లో ఒక పెద్ద టివి ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది.2019 లో వైసిపి అధికారంలోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్ లు మూతపడిన విషయం పాఠకులకు తెలిసిందే.2024 లో తెలుగుదేశం ప్రభుత్వం భారీ విజయం సాధించిన విషయం విదితమే.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ లకు తిరిగి తెరుస్తారని తెలుస్తోంది.మున్సిపల్ అధికారులు అన్నా క్యాంటీన్ ను కొందరు పరసిలించినట్టు సమాచారం.అధికారులు తనిఖీల్లో టివి లేనట్టు గుర్తించినట్టు సమాచారం.పెద్ద టివి లేకపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.సిబ్బంది ప్రమేయం వుందా,దొంగతనం ఏమైనా జరిగిందా అని ఆలోచనలో పడ్డారు.దొంగతనం జరిగితే తాళాలు పగిలి వుండాలి,అలాంటి ది కనిపించడం



లేదు. ఏది ఏమైనా అన్నా క్యాంటీన్ లో టివి మాయం అయిందా,అసలు అక్కడ టివి ఉందా అని వాకబ్ చేస్తున్నట్టు సమాచారం.అన్నా క్యాంటీన్ లో టివి మాయం కావడంతో తెలుగుదేశం నాయకులు సీరియస్ గా తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

గురువారం13 జూన్ 2024

# రాష్ట్ర మంత్రుల ప్రమాణ స్వీకారం.!


కొణిదెల పవన్ కళ్యాణ్
(కాపు)


కింజరాపు అచ్చెన్నాయుడు
(బీసీ, కొప్పల వెలమ)


కొల్లు రవీంద్ర
(బీసీ మత్స్యకార)


నారా లోకేష్
(కమ్మ)


వంగలపూడి అనిత
(ఎస్సీ మాదిగ)


నాదెండ్ల మనోహర్
(కమ్మ)


పి.నారాయణ
(కాపు)


నిమ్మల రామానాయుడు
(కాపు)


సత్యకుమార్ యాదవ్
(బీసీ, యాదవ)


ఎన్.ఎమ్.డి.ఫరూక్
(ముస్లిం మైనారిటీ)


ఆనం రామనారాయణరెడ్డి
(రెడ్డి)


పయ్యావుల కేశవ్
(కమ్మ)

**ఆంధ్ర ప్రగతి గన్నవరం జూన్ 12:** ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రులుగా పవన్ కల్యాణ్, నారా లోకేష్ లు ప్రమాణస్వీకారం చేస్తున్నారు.నారా లోకేష్ అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారత దేశ సార్వభౌమ అధికారాన్ని సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతకరణ సుద్ధితో నిర్వహిస్తానని, భయంగాని, పక్షపాతంగాని, రాగద్వేషాలుగాని లేకుండా, రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికి న్యాయం చేకూరుస్తానని దైవ సాక్షిగా ప్రామాణం చేశారు. లోకేష్ అనే నేను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నా పరిశీలనకు వచ్చిన, లేదా నాకు తెలియ వచ్చిన ఏ విషయాన్ని, నా కర్తవ్యాలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన మేరకు తప్ప ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఏ వ్యక్తికి, వ్యక్తులకు తెలియజేయనని దైవసాక్షిగా ప్రమాణం చేశారు.అనంతరం వరుసగగా కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, అనిత వంగలపూడి, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, ఎన్ఎండీ ఫరూక్, ఆనం రామనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, డోలా బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్ధన రెడ్డి, టీజీ భరత్, ఎస్. సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, ముండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేశారు.


నారా చంద్రబాబు నాయుడు


అనగాని సత్యప్రసాద్
(బీసీ, గౌడ)


కొలుసు పార్థసారధి
(బీసీ, యాదవ)


డోలా బాలవీరాంజనేయస్వామి
(ఎస్సీ మాల)


కందుల దుర్గేష్
(కాపు)


బీసీ జనార్థన్ రెడ్డి
(రెడ్డి)


ఎస్.సవితమ్మ
(కురబ)


మండిపల్లి రామ్ ప్రసాద్
(రెడ్డి)


గొట్టిపాటి రవి
(కమ్మ)


గుమ్మడి సంధ్యారాణి
(ఎస్టీ)


టీజీ భరత్
(ఆర్య వైశ్య)


వాసంశెట్టి సుభాష్
(బీసీ, శెట్టిబలిజ)


కొండపల్లి శ్రీనివాస్
(బీసీ తూర్పు కాపు)